గృహిణి అదృశ్యం

మాధవి(ఫైల్)

దుండిగల్, మే 26: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ గృహిణి అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం డివిజన్ అవెన్యూ ఎంక్లేవ్‌లో నివాసం ఉంటున్న డి.సురేశ్ మాధవి(35)కి గత 19 ఏండ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం ఉండగా.. వారిలో కూతురు అనుశ్రీ(16), కొడుకు పార్థివన్(14) ఉన్నారు. సురేశ్ కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తుండగా.. మాధవి చిన్న బిజినెస్ చేసుకుంటూ ఇంటివద్దనే ఉంటుంది. ఇటీవల బిజినెస్‌లో నష్టం రావడంతో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పాడ్డాయి. ఈనెల 20న సాయంత్రం 4 గంటలకు కళాశాలకు వెళ్లగా.. అప్పటికే ఇంట్లో భార్య, తన ఇద్దరు పిల్లలు ఉన్నారు. తిరిగి 6.30 గంటలకు ఇంటికి వచ్చేసరికి భార్య ఇంట్లో కన్పించలేదు. పిల్లలు ఇంట్లోలేని సమయంలో ల్యాప్‌టాప్, కెమెరా, బట్టలు తీసుకెళ్లింది. ఆమె ఆచూకీ కోసం బంధువులు, తెలిసిన వారికి వాకబు చేయగా.. ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 26 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) ఇలా ఉన్నాయి. టమాట 33, వంకాయ 28, బెండకాయ 45, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 40, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 16, ఫ్రెంచ్ బీన్స్ 145, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 75, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 17, క్యాప్సికం 50, ఆలుగడ్డ 31, కీరా 18, దోసకాయ 23, సొరకాయ11, పొట్లకాయ (1) 18, కందగడ్డ 64, ఉల్లిపొరక 75, ఉల్లిగడ్డ 22, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35 గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

వందశాతం స్వచ్ఛతను సాధించడమే లక్ష్యం

- జీవీపీలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణ
- కూకట్‌పల్లి జోన్‌లో 369 జీవీపీలు
- తొలగించినవి 317 జీవీపీలు..
- ఇంకా తొలగించాల్సినవి 52 జీవీపీలు
- స్వచ్ఛతకు.. మరోసారి స్పెషల్ డ్రైవ్

కూకట్‌పల్లిజోన్‌లో తొలగించిన జీవీపీ వద్ద టీ తాగుతున్న పారిశుధ్య కార్మికులు,తొలగించిన జీవీపీలో ముగ్గులు వేసిన పారిశుధ్య కార్మికులు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 26: వందశాతం స్వచ్ఛతను సాధించడమే లక్ష్యంగా జీహెచ్ ఎంసీ ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. కాలనీలు, బస్తీల్లో నివసించే ప్రజల నుంచి ప్రతి రోజూ స్వచ్ఛ ఆటోలతో వ్యర్థాలను సేకరించే కార్యక్రమం నిర్విరామంగా చేపడుతున్నా.. ఖాళీ ప్రదేశాలు, రోడ్ల పక్కన చెత్త కుప్పలు దర్శనమిస్తూనే ఉన్నాయి. స్వచ్ఛ ఆటోల్లో చెత్త, వ్యర్థాలను వేయలేక కొందరు.. చిన్న చిన్న తోపుడుబండ్లపై వ్యాపారాలు చేసేవారు వ్యర్థాలను స్వచ్ఛ ఆటోలలో వేయకుండా రోడ్లపై ఖాళీ ప్రదేశాల్లో పడేస్తున్నారు. రాత్రి వేళల్లో చెత్త కవర్లను తీసుకొచ్చి రోడ్డు పక్కన పడేసి పోతున్నారు. ఒకరు వేసిన తర్వాత మరొకరు ఆ ప్రాంతంలో చెత్తను వేయడంతో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారుతుంది. ఇలా తరచుగా చెత్త వేసే ప్రాంతాలు(జీవీపీ)లు రోజురోజుకూ పెరుగుతుండటంతో జీహెచ్ఎంసీ అధికారులు వీటిని తొలగించే దిశగా కార్యాచరణ రూపొందించారు. గతంలో పలుమార్లు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినా జీవీపీలను తొలగించడంలో విఫలమైన అధికారులు ఈసారి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

52 జీవీపీలను తొలగించేలా..

కూకట్‌పల్లి జోన్‌లోని ఐదు సర్కిళ్ల పరిధిలో తరచుగా చెత్తవేసే ప్రాంతాలు (జీవీపీ-గార్బేజ్ వనరబుల్ పాయింట్స్)లు 369కు పైగా ఉండేవి. ఇప్పటి వరకు 317 జీవీపీలను తొలగించగా.. మిగిలిన 52జీవీపీలను పూర్తిగా తొలగించడంపై అధికారులు దృష్టిని సారించారు.

ప్రజలకు అవగాహన..

కాలనీలు, బస్తీల్లో గుర్తించిన జీవీపీలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టారు. ఏఎంహెచ్‌వో పర్యవేక్షణలో ఎస్ఎఫ్ ఏలు, ఆర్‌పీలు, సీవోలు కూడిన ప్రత్యేక స్వచ్ఛ బృందాలను సిద్ధం చేశారు. ఈ బృందాలు కాలనీలు, బస్తీల్లో పర్యటించి తరచుగా చెత్తవేసే ప్రాంతాలను గుర్తించడం, ఆ ప్రాంతాల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించేందుకు సర్వే చేయాలి. స్వచ్ఛ ఆటోలకు ట్యాగ్ చేయని గృహాలను గుర్తించి వారిని స్వచ్ఛ ఆటోలోనే చెత్త వేసేలా అవగాహన కల్పించాలి. గుర్తించిన జీవీపీని తొలగించి ముగ్గులు వేయాలి. జీవీపీల దగ్గర ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లను ఏర్పాటు చేస్తారు. పారిశుధ్య కార్మికులకు డస్ట్‌బిన్ ఇవ్వడంతో పాటు ప్రతి రోజు ఉదయాన్నే వారు ఊడ్చిన చెత్తను ప్రత్యేక వాహనాల్లో తరలించడం, ప్రతి రోజు నిర్ధేశిత సమయంలో వ్యర్థాలను తరలించేలా చర్యలు తీసుకోవాలి. తొలగించిన జీవీపీల పరిసర ప్రాంతాల్లో కొత్త జీవీపీ ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. స్వచ్ఛ ఆటోలు ప్రతి రోజు... కేటాయించిన ఇంటికి, కాలనీని తప్పనిసరిగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి ఇంట్లో వెలువడే వ్యర్థాలు తప్పనిసరిగా స్వచ్ఛ ఆటోల్లోనే వేసేలా అవగాహన కల్పించాలి. వారాంతపు సంతలు, వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లతో చెత్త, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా కార్యాచరణ రూపొందించాలి. ఎక్కడైన జీవీపీలు కనిపిస్తే... ఎస్ఎఫ్ ఏలు పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది.

సర్కిళ్ల వారీగా పరిశీలిస్తే...

సర్కిల్	జీవీపీలు (గతంలో)	తొలగించిన జీవీపీలు	ప్రస్తుతం ఉన్న జీవీపీలు
మూసాపేట	162	147	15
కూకట్‌పల్లి	72	58	14
కుత్బుల్లాపూర్	23	23	0
గాజులరామారం	48	34	14
అల్వాల్	64	55	09
మొత్తం	369	317	52

చెత్తను పారబోస్తే భారీగా జరిమానా

జోన్ పరిధిలో ఇప్పటికే 300లకు పైగా జీవీపీలను తొలగించాం. మిగిలిన జీవీపీలను త్వరలోనే తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నాం. కాలనీలు, బస్తీల్లో నెలకొన్న జీవీపీలన్నింటిని తొలగించేందుకు అసోసియేషన్ నేతలతో.. స్థానిక ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తూ.. స్వచ్ఛ పరిసరాల కోసం సహకరించాలని కోరుతున్నాం. ఆయా సర్కిళ్ల పరిధిలో గుర్తించిన జీవీపీలలో చెత్తను, వ్యర్థాలను వేస్తున్న వారిని గుర్తించి.. అక్కడ వారు చెత్తను వేయకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఆటోలో చెత్త, వ్యర్థాలు వేయకుండా బహిరంగ ప్రాంతాల్లో వేస్తున్న వారికి భారీగా జరిమానా విధిస్తున్నాం. వందశాతం స్వచ్ఛతను సాధించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరుతున్నాం.

– పల్లె మోహన్‌రెడ్డి, ఎస్‌డబ్ల్యూఎం, డీసీ, కూకట్‌పల్లి జోన్

మధుమేహంపై అవగాహన కలిగి ఉండాలి

డయాబెటీస్ ఎక్స్‌పో -2024 ప్రారంభోత్సవంలో మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ

డయాబెటీస్ ఎక్స్‌పో -2024 ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ చీఫ్ జస్టిస్ ఎన్‌వీ రమణ, తదితరులు

కొండాపూర్, మే 26: మధుమేహంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి దరిచేరకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు వచ్చాక పాటించాల్సిన నియమాలపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ అన్నారు. ఆదివారం డాక్టర్ మోహన్స్ డయాబెటీస్ స్పెషాలిటీస్ సెంటర్ ఆధ్వర్యంలో ఫిల్మ్‌నగర్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన డయాబెటీస్ ఎక్స్‌పో-2024కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధుమేహం వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తుందని, దేశంతోపాటు హైదరాబాద్ నగరంలో వ్యాధి తీవ్రత పెరుగుతుందన్నారు. యువత, చిన్న పిల్లలు సైతం మధుమేహం వ్యాధికి గురవుతున్నారని, మారుతున్న జీవన విధానాలు, ఆహారపు అలవాట్లు ప్రధాన కారణంగా మారుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ చైర్మన్ డాక్టర్ కే సతీశ్‌రెడ్డి, ప్రొఫెసర్ బీకే సహాయ్, డాక్టర్ వీ మోహన్, డాక్టర్ ఆర్ఎం అంజన తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ తండాలో విగ్రహ ప్రతిష్ఠ

మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండా బస్తీలో శ్రీసేవాలాల్ మహారాజ్, మేరయా యాడిల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహాబోగ్ బండారో వేడుకల్లో కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ పూజ, హోమాల్లో శ్రీకాంత్ పాల్గొని తండావాసులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్వామి నాయక్, తిరుపతి నాయక్, సీతారాంనాయక్, గోపి నాయక్, లక్పతి నాయక్, మోహన్ నాయక్, లక్ష్మణ్, దశరథ్ నాయక్, రవి, శ్రీను, కాల్యా, మోహన్, ఎస్పీ నాయ్ తదితరులు పాల్గొన్నారు.

– మియాపూర్, మే 26

శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2003-04 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం 'ఆత్మీయ సమ్మేళనం' జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయుడిని సన్మానించి సత్కరిస్తున్న పూర్వ విద్యార్థిని, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

– శేరిలింగంపల్లి, మే 26

మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులకు సన్మానం

క్రీడాకారులను సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న విజయ్‌కుమార్

కొండాపూర్, మే 26 : గోవాలో నిర్వహించిన గోవా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ క్రీడల్లో పథకాలతో మెరిసిన చందానగర్ పీజేఆర్ స్టేడియం క్రీడాకారులను ఆదివారం హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ ఘనంగా సత్కరించి, నగదు ప్రోత్సాహకం అందజేశారు. పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులతోపాటు మార్షల్ ఆర్ట్స్ కోచ్ లక్ష్మణ్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. పీజేఆర్ స్టేడియంలో మెరుగైన శిక్షణను అందిస్తూ దేశం గర్వించే స్థాయి క్రీడాకారులను తయారు చేస్తున్న కోచ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. పథకాలు సాధించిన వారిలో పూజిత, ప్రదీప్, శివలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకుడు పుట్ట వినయ్‌కుమార్ గౌడ్, రెడ్డి ప్రవీణ్‌రెడ్డి, విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తా

బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, మే 26 : ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తామని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బౌరంపేట్‌లోని ల్యాండ్ మార్క్-2 కాలనీలో కాలనీవాసులు నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ బాక్స్‌ను ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్‌లైన్లకు మరమ్మతులు

వినియోగదారులు సహకరించాలి: విద్యుత్ అధికారులు

మియాపూర్, మే 26 : విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం 11 కేవీ మైత్రి నగర్ ఫీడర్ పరిధిలో నైనా గార్డెన్స్, మైత్రి నగర్, విజ్ఞాన్ పురికాలనీ, మైత్రినగర్ ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతం, సాయిబాబానగర్‌లలో సోమవారం ఉదయం 11-12.30 వరకు.. 11 కేవీ మాధవరంనగర్ ఫీడర్ పరిధిలో దీనబంధుకాలనీ, మాధవరంనగర్‌కాలనీ, కమలప్రసన్ననగర్ కాలనీలో మధ్యాహ్నం 1.30-3 వరకు, 11 కేవీ జలకన్య ఫీడర్ పరిధిలో జలకన్య, భూదేవి హిల్స్, తులసీనగర్, శివనగర్ ప్రాంతాల్లో 3.30- 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఆల్విన్‌కాలనీ ఏఈ తెలిపారు. 11 కేవీ శ్రీనివాసం ఫీడర్ పరిధిలో అరుణ సొసైటీ, జయనగర్ రోడ్ 1, 2, 3, 4 ప్రాంతాల్లో ఉదయం 11-12.30 వరకు, 11 శ్రీనివాసం రామ్‌నగర్ ఫీడర్ పరిధిలో సాయిచరణ్‌కాలనీ, శ్రీరాంనగర్, శ్రీనివాస్‌సగర్, ఇందిరనగర్ ప్రాంతాల్లో 1.30-3 గంటల వరకు, 11 కేవీ పీజేఆర్ ఫీడర్ పరిధిలో పీజేఆర్‌నగర్, అంబేద్కర్‌నగర్, శివమ్మ కాలనీ, జన్మభూమి కాలనీలో 3.30-5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు భాగ్యనగర్ ఏఈ తెలిపారు. 11 కేవీ సెవన్ హిల్స్ ఫీడర్ పరిధిలో హోలిస్టిక్ హాస్పటల్ ఏరియా, సెవెన్ హిల్స్ ప్రాంత్లాలో 11-12.30 వరకు, 11 కేవీ అల్లాపూర్ సొసైటీ ఫీడర్ పరిధి అల్లాపూర్ సొసైటీలో 1.30-3 వరకు, 11 కేవీ గౌతమీ నగర్ ఫీడర్ పరిధిలో శ్రీనివాస కాలనీ, గౌతమీనగర్ ప్రాంతాల్లో 3.30-5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు హైదర్‌నగర్ ఏఈ తెలిపారు.

■ జగద్గిరిగుట్ట : చింతల్, హెచ్ఎంటీ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో సోమవారం మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ రాధాకిషన్‌రెడ్డి తెలిపారు. చింతల్ భగత్‌సింగ్‌నగర్ ఫీడర్ పరిధిలో భగత్‌సింగ్‌నగర్, దుర్గానగర్, స్ఫూర్తినగర్, చింతల్, చంద్రానగర్, శినగర్‌లో ఉదయం 11నుంచి 12.30 వరకు సరఫరా ఉండదు. హెచ్ఎంటీ సబ్‌స్టేషన్ గాంధీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం వరకు చింతల్, రంగానగర్, చంద్రానగర్-2, సాయికాలనీలో విద్యుత్ ఉండదు.

■ మాదాపూర్ : హఫీజ్‌పేట్‌లోని పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు ఎల్అక్ట్రికల్ ఏఈ ఇంద్రాసేనారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 11 కేవీ శ్రీరామ్‌నగర్ ఫీడర్ పరిధిలోని ప్రజయ్ సిటీ, ఇండస్ట్రియల్ ఏరియా, కుమ్మరి బస్తీ, శ్రీరామ్‌నగర్, భాను టౌన్ షిప్, డబుల్‌బెడ్ రూం ఇండ్లలోని పలు ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయగా 11కేవీ మాధవనగర్ ఫీడర్ పరిధిలో సాయి బ్యాంక్ ఏరియా, మాధవనగర్ పార్ట్, మాతృశ్రీనగర్ సొసైటీ ఏరియా, 11 కేవీ మాతృశ్రీ నగర్ ఫీడర్ పరిధిలోని మధ్యాహ్నం 12:30 నుంచి 2:30 వరకు, 11 కేవీ మాతృశ్రీనగర్ ఫీడర్ పరిధిలోని మాతృశ్రీనగర్, బోర్ పార్క్, టెంపుల్ పార్క్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలగనున్నట్లు ఆయన తెలిపారు.

■ దుండిగల్ : 33/11కేవీ ఎలీఫ్ సబ్‌స్టేషన్, 11కేవీ డాక్టర్స్ కాలనీ ఫీడర్ పరిధిలోని కరెంట్ వైర్లకు అడ్డుగా వచ్చిన చెట్లకొమ్మల తొలగింపు, ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, అదే విధంగా మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు 11కేవీ ప్రగతినగర్ ఫీడర్ పరిధిలోని చర్చిరోడ్డు, నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం, జూడీ యోమాల్, తిరుమల ఫర్నిచర్, ప్రగతిసెంట్రల్ ఏరియా, అపురూపకాలనీ, మూడుకోతుల బొమ్మల చౌరస్తా కుడివైపు తదితర ప్రాంతాల్లో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ డేగ సమ్మయ్య తెలిపారు. వినియోగదారులు సమస్యను గుర్తించి తమతో సహకరించాలని కోరారు.

■ **బహదూర్‌పల్లి పరిధిలో...**

33/11కేవీ బహదూర్‌పల్లి సబ్‌స్టేషన్, 11కేవీ లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలోని లక్ష్మీనగర్, సూరారం విలేజ్, అయ్యప్పసొసైటీ, విశ్వకర్మ కాలనీ తదితర ప్రాంతాల్లో సోమవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ బి.సాయికిరణ్ తెలిపారు.

■ కేపీహెచ్‌బీ కాలనీ : బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ విద్యాసాగర్ తెలిపారు. సోమవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్, వివేక్‌నగర్, ఒమిని వైద్యశాల పరిసర ప్రాంతాలలో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆర్‌వీ లక్ష్మీ అపార్ట్‌మెంట్, వివేక్‌నగర్, న్యూ బాలాజీనగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

■ బాలానగర్ : 33/11 కేవీ విద్యుత్ మరమ్మతు పనులు, చొట్ల కొమ్మల తొలగింపు కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్ (సీబీడీ) ఏడీఈ పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు ప్రశాంత్‌నగర్ సబ్‌స్టేషన్, గణేష్ కాంత ఫీడర్ పరిధిలోని ప్రశాంత్‌నగర్, గణేష్‌కాంత, ఎన్‌కే టూల్స్, కోర్ట్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. ఉదయం 11 గంటల నుంచి 12:30 గంటల వరకు ప్రశాంత్‌నగర్, బోయిన్‌పల్లి సబ్ స్టేషన్స్ ప్రశాంత్‌నగర్, జయనగర్ ఫీడర్స్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3 గంటల వరకు ప్రశాంత్‌నగర్, న్యూ బోయిన్‌పల్లి సబ్ స్టేషన్స్ పరిధి శక్తిపురం, సాయిబాబా టెంపుల్ ఫీడర్స్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నది. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంత్‌నగర్, న్యూబోయిన్‌పల్లి సబ్ స్టేషన్స్ పరిధి సోనీ కాంప్లెక్స్, రిలయన్స్ విల్లా ఫీడర్స్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నది.

■ కొండాపూర్ : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపుతో కొత్తగూడ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. కొమ్మల తొలగింపుతో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు శిల్పా పార్కులో, మధ్యాహ్నం 2గంటల నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు ఆదిత్య అపార్ట్‌మెంట్స్ పరిసరాలు, ఇజ్జత్‌నగర్, అలేఖ్య హోమ్స్ పరిసరాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

■ కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏఈ చైతన్య తెలిపారు. సోమవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కూకట్‌పల్లి గ్రామం, బీజేపీ కార్యాలయం రోడ్డు, రామాలయం దేవాలయం రోడ్డు పరిసర ప్రాంతాల్లో... మధ్యాహ్నం 1.30 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు సంగీత్ నగర్, రావుస్ పాఠశాల పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

■ **కేపీహెచ్‌బీ కాలనీలో...**

కేపీహెచ్‌బీ కాలనీ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ విద్యాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు కేపీహెచ్‌బీ కాలనీ 4వ రోడ్డు, హనుమాన్ టెంపుల్, మమూరి ఎస్టేట్స్, చౌదరి మెస్, వాటర్ ట్యాంక్ ఏరియా, శ్యామ్‌ముఖర్జీ పార్కు పరిసర ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎంఐజీ 295, సుబ్బయ్య హోటల్, మమత వైద్యశాల, మధుసూదన్ వైద్యశాల, కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్, రోడ్డు నంబర్ 5, ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1 బస్టాప్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఉద్యోగుల కాలనీని ఉత్తమంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే గాంధీ


ఎమ్మెల్యే గాంధీతో టీఎన్‌జీవో కాలనీ వాసులు

మియాపూర్, మే 26 :పలు ప్రభుత్వశాఖల్లో ఉద్యోగాలు నిర్వర్తించే ఉద్యోగులు నివసించే టీఎన్‌జీవోస్ కాలనీని మౌలిక వసతుల పరంగా ఉత్తమంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కాలనీ వాసులకు నిరంతరం అందుబాటులో ఉండి అభివృద్ధికి తోడ్పాటునందిస్తానన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్‌జీవోస్ కాలనీలో నెలకొన్న సమస్యలపై కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీని ఆదివారం ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు, తాగునీటి వసతి పెంపు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగుల సేవలు ఎంతో విలువైనవన్నారు. ఉద్యోగులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కాలనీని పచ్చదనం పరిశుభ్రత వసతుల కల్పనలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మంత్రిప్రకడ సత్యనారాయణ, కాలనీ వాసులు సుధాకర్ , సంజీవయ్య, సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

శేరిలింగంపల్లి, మే 26 : రక్తదానం ప్రాణదానంతో సమానమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని డైమండ్‌హైట్స్‌లో కల్వకొలను చిత్తరాంజన్‌దాస